సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 157 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 26-08-2026

## సాదిక్ ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



❖కాకినాడ పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు.

❖ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అతడికి సహకరించిన వారిని కూడా విచారించాలన్నారు.

కాకినాడ పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మిగతా 2లో

### పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు

# శాశ్వత పరిష్కారం చూపిస్తాం

## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం

➢నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం

➢30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం.. చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్

➢ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

➢30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి

➢వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేశారు. మిగతా 2లో

## మీరెన్ని కేసులు పెట్టినా.. నా గొంతు ఆగదు



▸▸తనపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ఎఫ్ఐఆర్ దశలోనే ఉన్నాయని, ఇప్పటివరకు ఛార్జ్‌షీట్లు దాఖలు చేయలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు.

▸▸ఒకే ఘటనకు సంబంధించి పలు కేసులు నమోదు చేసి తనను వేధించాలని చూస్తున్నారని చెప్పారు.

▸▸రాజకీయ విమర్శలు చేసినందుకే కేసులు పెడుతున్నారని, వాటికి భయపడేది లేదని స్పష్టం చేశారు. మిగతా 2లో

## మేం సిద్ధం.. మా దాడి మొదలవుతుంది: ఇరాన్

●ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను మరింత విస్తరించడంతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి.

●ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ మార్గాలను దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా కొత్త ఆంక్షలను ప్రకటించింది. అయితే ఈ చర్యలకు తాము భయపడబోమని ఇరాన్ తేల్చిచెప్పింది.



ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను మరింత విస్తరించడంతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ మార్గాలను మిగతా 2లో

## త్వరలో భారత్‌కు జిన్‌పింగ్ 400 మంది బృందంతో!

●ఢిల్లీ: వచ్చే నెల ( సెప్టెంబర్) ఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రధానితో ప్రత్యేక భేటీ సైతం జరగనున్నట్లు తెలుస్తోంది.



ఢిల్లీ: వచ్చే నెల ( సెప్టెంబర్) ఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రధానితో ప్రత్యేక భేటీ సైతం జరగనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు మిగతా 2లో

## 'అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు'



❊రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితమన్న కిషన్‌రెడ్డి

❊అమెరికా టూర్‌కు అనుమతి రాలేదని వెల్లడి

❊అర్హత లేని వ్యక్తులతో భేటీ అవ్వాలనుకున్నారని వ్యాఖ్య

❊మమ్దానీపై కిషన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు

❊సీఎం హోదాకు తగిన వారినే కలవాలని సూచన

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై సీఎం చేసిన ఆరోపణలు అర్థరహితమని మండిపడ్డారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్రం అనుమతి రాకముందే రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనను హడావుడిగా ఖరారు చేసుకున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి గతంలో మిగతా 2లో

★ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి... అంతా ఇన్‌స్టాగ్రామ్‌లో నడుస్తోంది

★సాంకేతికతను ఉపయోగించుకోకపోతే అవుట్‌డేట్ అవుతారు

★రూ.100 కోట్లకు ఎకరం అమ్మి సంకలు గుద్దుకున్నారు... నేను రూ.260 కోట్లకు అమ్మా

★సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది... మనం చెక్ పెట్టకపోతే ఎలా?

★మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం

★మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

★మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

★ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు.

★ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు.

★న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు

### మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను

# వేగవంతం చేయండి

## ఇది జెన్‌జీ యుగం





మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు.ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. మిగతా 2లో

### ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి

## సంక్షేమమే టీడీపీ ధ్యేయం




⌘కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్ళారిలో లోకేశ్ భావోద్వేగం

⌘రాయదుర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

⌘రాయలసీమకు సుజ్లాన్ భరోసా.. రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన

⌘రూ.10,000 కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

⌘ప్రాజెక్టు ద్వారా 4,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు

ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగం కొత్త ఊపు అందు కుంది. పవన విద్యుత్ రంగంలో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలో ప్రఖ్యాత సుజ్లాన్ సంస్థ రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడితో నెలకొల్పనున్న విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన మిగతా 2లో

### క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు

# అండగా నిలబడాల్సిన సమయం

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

●స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్

●కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు

●పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక

●పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య



స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన మిగతా 2లో

### గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టులో తాటివనాల ప్రక్రియ షురూ



'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది

తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వానాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్

తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి

కఠిన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకునే శక్తి తాటిచెట్లకు ఉందని వ్యాఖ్య

రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన మిగతా 2లో

### డబ్బు దురాశలో రాత్రికి రాత్రి

## భూములన్నీ పొంగులేటి 22ఏ లో పెట్టాడు

### ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు కాలనీల మీద పడి తిరుగుతున్నరు : హరీశ్ రావు

●కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు.

●పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబుతున్నడు.

●58 సంవత్సరాల కింద లే అవుట్ అయిందన్నా.. నేను సెకండ్ పర్చేజర్‌ను (కొనుగోలుదారు). గిప్పుడు తీసుకొనిపోయి దాన్ని 22ఏలో పెట్టుడు.. ఇదేం పిచ్చితనం.. ఇదేం తుగ్లక్ చర్య అని చెప్తున్నడని అన్నారు.



కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబుతున్నడు. 58 సంవత్సరాల కింద లే

# విధి నిర్వహణలో ప్రతిభకు సేవా పతకాలు

35 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి 'అతి ఉత్కృష్ట', 'ఉత్కృష్ట' సేవా పతకాలు
















**కర్నూలు క్రైమ్, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్) :** విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందిని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘనంగా సత్కరించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో 2025--26 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'అతి ఉత్కృష్ట', 'ఉత్కృష్ట' సేవా పతకాలను 35 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో విశిష్ట సేవలు అందించిన వారికి ఈ గౌరవం దక్కిందన్నారు. సేవా పతకాలు పొందిన వారిని మిగతా పోలీసు సిబ్బంది ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**'అతి ఉత్కృష్ట' సేవా పతకాలు పొందిన వారు -- 14 మంది**

పి. ఏసురత్నం (ARSI), యు.ఎం. శ్రీనివాసులు (ASI), టి. నాగభూషణరావు (PC), ఎం.సి. వెంకటస్వామి (PC), పి. మోహన్‌రెడ్డి (ARHC), వి. ఎర్రన్న (PC), జి. మహమ్మద్ సిరాజుల్ అమీర్ (ARPC), ఎం.డి. హనీఫ్ (HC), బి. వీరారెడ్డి (HC), వై. హరిచంద్రుడు (HC), పి. సౌందర్‌రాజు (ARPC), జరదొడ్డి దేవదానం (HG), వన్నాల రఘు (HG), పఠాన్ దిదార్ ఖాన్ (HG)లకు 'అతి ఉత్కృష్ట సేవా పతకాలు' అందజేశారు.

**'ఉత్కృష్ట' సేవా పతకాలు పొందిన వారు -- 21 మంది**

బి.వి. విక్రమసింహ (4టౌన్ సిఐ), కె. దివాకర్, కె. రవీంద్ర సింగ్, బి. శ్రీనివాసులు, ఎం. దేవదాసు, కె. హరి ప్రసాద్‌రెడ్డి, డి.పి. రాజకుల్లాయప్ప, పి. రఘునాథ్, కె. కృష్ణకుమార్, ఎం.వి. అనంతరామ్, ఆర్.ఎం. నాగరాజు, ఎం. కృష్ణ, జి. పూర్ణబాయి, పి. మద్దిలేటి స్వామి, బి. విజయభాస్కర్, పి. నాగశేషు, మంగలి తిప్పయ్య, సింగోటి వెంకటరమణ, కెంచుగుండు గోపాల్‌రావు, హరిజన రంగస్వామి, బానావత్ రామకృష్ణ నాయక్‌లకు 'ఉత్కృష్ట సేవా పతకాలు' అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

రానున్న గణేశ్ ఉత్సవం, దసరా పండుగలు, స్థానిక ఎన్నికల వేళ పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి

ప్రాపర్టీ నేరాలను చేధించాలి

రికవరీలు చేయాలి








**కర్నూలు క్రైమ్, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్):** జిల్లాలో నేర నియంత్రణే లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న గణేశ్ ఉత్సవాలు, దసరా పండుగ, దేవరగట్టు బన్నీ ఉత్సవం, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తూ, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయా మండలాల్లోని గ్రామపంచాయతీల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా సంఘటన జరిగినా, సమస్య తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల సమయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి అవసరమైన చోట పూచికత్తుతో ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జిల్లాలోని ఆయుధా(తుపాకులు)లను ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోపు డిపాజిట్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను వేగవంతం చేసి, మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ నేరాల దర్యాప్తును పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ప్రాపర్టీ నేరాలను ఫింగర్ ప్రింట్, క్లూజ్ టీంతో త్వరితగతిన చేధించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. అనధికారిక బాణసంచా కలిగి ఉన్న గోదాములు, దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా కలిగి ఉంటే కేసులు నమోదు చేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ రానున్న ఎన్నికల విధులలో గట్టి భద్రతతో పని చేయాలన్నారు. నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు వెంకట్రామయ్య, వెంకటరమణ, దుర్గాప్రసాద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఉత్కృష్ట సేవా పతకం అందుకున్న 4టౌన్ సీఐ విక్రమ్ సింహా


కర్నూలు ఎస్పీ చేతుల మీదుగా 'ఉత్కృష్ట' సేవా పతకం అందుకున్న 4టౌన్ సీఐ విక్రమ్ సింహా



**కర్నూలు క్రైమ్, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్) :** విధి నిర్వహణలో ప్రతిభ, నిబద్ధత, క్రమశిక్షణతో విశిష్ట సేవలు అందించినందుకు కర్నూలు 4టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ బి.వి. విక్రమ్ సింహాకు 'ఉత్కృష్ట సేవా పతకం' లభించింది. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా సీఐ విక్రమ్ సింహా సేవా పతకాన్ని అందుకున్నారు. 2025--26 సంవత్సరానికి విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'అతి ఉత్కృష్ట', 'ఉత్కృష్ట' సేవా పతకాలలో భాగంగా ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో విశిష్ట సేవలు అందించిన వారికి ఈ గౌరవం దక్కిందన్నారు. సేవా పతకాలు పొందిన వారిని మిగతా పోలీసు సిబ్బంది ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్కృష్ట సేవా పతకం అందుకున్న సీఐ విక్రమ్ సింహాను పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## డీఎస్పీ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన డోన్ ఎంవీఐ క్రాంతికుమార్

పోలీస్ మెడల్ అందుకున్న డీఎస్పీ శ్రీనివాసులకు అభినందనలు తెలిపిన డోన్ ఎంవీఐ క్రాంతికుమార్



**డోన్, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్):** పోలీస్ మెడల్ అందుకున్న డీఎస్పీ శ్రీనివాసులను డోన్ ఎంవీఐ క్రాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించి పోలీస్ మెడల్ అందుకున్న డీఎస్పీ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఎంవీఐ క్రాంతికుమార్ ఆకాంక్షించారు.

## జగన్‌కు రాఖీ కట్టిన కంగాటి శ్రీదేవమ్మ



**తాడేపల్లి, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. సమావేశం అనంతరం శ్రీదేవమ్మ వైఎస్ జగన్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలపై ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ చర్చించారు.

## వెల్దుర్తి పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలి...



**వెల్దుర్తి ఆగస్టు 25( సీమ కిరణం న్యూస్ ):** వెల్దుర్తిలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కలిసి సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ సిపిఐ సీనియర్ నాయకులు డి రాజు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు మాజీ రైతు సంఘం నాయకులు బాలరాజు కలిసి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి. క్రిష్ణగిరి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుంచి వెల్దుర్తి పట్టణంలో డోన్ టు కర్నూల్ రోడ్డును వెడల్పు చేయాలని రామళ్లకోట రోడ్డు వెడల్పు చేయాలని అదేవిధంగా వెల్దుర్తి మండలాన్ని కరువు మండల ప్రకటించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూమిలో సాగు చేసుకున్న ప్రతి రైతుకు అసైన్మెంట్ కమిటీ ద్వారా డి పట్టా పాస్ బుక్ పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని హంద్రీనీవా ద్వారా కాలువలు ఏర్పాటు చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కు వినతి పత్రం సమర్పించారు.

## విద్యా సంస్థలలో అభివృద్ధి పరుగులు.. నూతన భవనాలు ప్రారంభం...

రూ.2.88 కోట్లతో విద్యాసంస్థల్లో నూతన భవనాలు





**వెల్దుర్తి ఆగస్టు 25 (సీమకిరణం న్యూస్ ):** కర్నూలు జిల్లా,వెల్దుర్తి, ఆగస్టు 25: వెల్దుర్తి మండలంలోని వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల్లో రూ. 2.88 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన నూతన భవనాలు, అదనపు తరగతి గదులను పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు.జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా బాలికల జూనియర్ కళాశాల, మండల విద్యాశాఖ కార్యాలయంలో నిర్మించిన భవనాలు, గదులను ఎమ్మెల్యే ప్రారంభించి విద్యార్థులు, సిబ్బందికి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత అభివృద్ధి చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు బొమ్మరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ ఎల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ రమాకాంత్ రెడ్డి, పుల్లగుమ్మి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీ నగరం మహి రెడ్డి ఎంఈఓ ఇందిర, జెడ్పీటీసీ సుంకన్న, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ ఈవో, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడీ ఉంటేనే పంట కొనుగోలు

ఫార్మర్ ఐడీ తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి ఏ.రాజేష్



**ప్యాపిలి ఆగస్టు 25 (సీమ కిరణం న్యూస్):** ఫార్మర్ ఐడీ ఉన్న రైతుల నుంచి మాత్రమే పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఏ. రాజేష్ తెలిపారు. రైతులు పంట విక్రయించే సమయంలో తమ ఫార్మర్ ఐడీని తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. రైతులు తమ వివరాలు, సాగు చేసిన పంటకు సంబంధించిన సమాచారాన్ని సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఫార్మర్ ఐడీ లేని రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ఐడీ నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంట కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు రైతులు సహకరించాలని ఏ. రాజేష్ కోరారు.

# పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్. శంకర్ శర్మ





**కర్నూలు (ప్రతినిధి, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్):** మతసామరస్యానికి భారతదేశం ప్రతీక అని డాక్టర్. శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరం గాయత్రీ ఎస్టేట్ లోని జై గురుదత్త పాలిక్లినిక్ లో మిలాది నబీ పర్వదినం సందర్భంగా పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాది నబీ గా జరుపుకుంటారని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. భారతదేశంలో భిన్న మతాలు, కులాలు, సంస్కృతులు ఉన్నాయని అందువల్ల అందరూ ఐక్యంగా ఉండి వారి పండుగలను కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు. పేదలకు పండగ సందర్భంగా తన వంతు సహాయం చేశానన్నారు. మిలిది నబి పండగ విశిష్టతను డాక్టర్ శంకర్ శర్మ ఈసందర్భంగా వివరించారు. ఖురాన్ ను అనుసరించి జీవనవిధానాన్ని అవలంబించాలని మహమ్మద్ ప్రవక్త సూచించారని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. మనవాళికి మంచి జరగాలని మహమ్మద్ ప్రవక్త కోరారన్నారు. మిలాది నబి సందర్భంగా ముస్లిం లకు డాక్టర్. శంకర్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం సహాయ నిధి పేదల వరం







**డోన్ టౌన్, ఆగస్టు 25,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన మొత్తం రూ.25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయల )విలువైన చెక్కులను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆరోగ్య చికిత్సలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు మరియు ఇతర సంక్షేమ కారణాల నిమిత్తం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న దానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.


## ముగిసిన అంగన్వాడీ కార్యకర్తల జ్ఞాన జ్యోతి శిక్షణ



**ప్యాపిలి ఆగస్టు 25 (సీమ కిరణం న్యూస్):** ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ముగిసినట్లు సూపర్వైజర్ల తెలిపారు. శిక్షణలో చిన్నారుల పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రత, బాలల అభివృద్ధి, తల్లిదండ్రుల బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పౌష్టికాహారం అందించడం, వారి శారీరక, మానసిక అభివృద్ధిని పర్యవేక్షించడం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణాలు





**డోన్ టౌన్, ఆగస్టు 25,(సీమ కిరణం న్యూస్):** జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ ప్రోగ్రాం సెకండ్ స్పెల్ లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు డోన్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ప్రధానమైనటువంటి భూమిక అని పేర్కొన్నారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా డి ఆర్ పి లు అంగన్వాడీ కేంద్రం అందించే 6 రకాలైనటువంటి సేవలు 1.పూర్వ ప్రాథమిక విద్య 2.అనుబంధ పోషకాహారం 3.ఆరోగ్య పరీక్షలు 4. వ్యాధి నిరోధక టీకాలు 5. రెఫరల్ సేవలు. 6. పోషకాహార ఆరోగ్య విద్య గురించి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. వీటితోపాటు ఆర్ ఎల్ ఎం కృత్యాలు, పిల్లల రక్షణ సంరక్షణ, లింగ భావన, అంగన్వాడీ కేంద్రాలు డిజిటల్ సేవలు, సమ్మిళిత విద్య, వైకల్యాలు రకాలు, దీక్ష యాప్ దీక్ష కోర్సెస్ మొదలైన అంశాలలో మరింత విషయవగాహనను శిక్షణార్థులకు అందించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అన్నింటిని అంగన్వాడి కేంద్రాలలో తప్పకుండా అమలు చేసి పిల్లల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు పరమేశ్వరమ్మ, ఉమారాణి, తిప్పమ్మ లు అలాగే డిఆర్పీలు జగన్నాథ్ రెడ్డి, హాజీ, సుమన్ లు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు చిన్న మాదన్న మృతి

కోట్ల సుజాతమ్మ సంతాపం



**ప్యాపిలి ఆగస్టు 25 (సీమ కిరణం న్యూస్) :** మండల పరిధిలోని చిన్నపొదిల్లా గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పుల్లాసు చిన్న మాదన్న మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాదన్న నివాసానికి వెళ్లిన ఆమె ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మాదన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మాదన్న ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.


# ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ


సైబర్ నేరాలు, మహిళలు-- చిన్నారుల భద్రతపై అవగాహన పోస్టర్లు ఆవిష్కరణ










**కర్నూలు క్రైమ్, ఆగస్టు 25 (సీమకిరణం న్యూస్):** ప్రజల భద్రత, అత్యవసర సేవలు, మహిళలు--చిన్నారులపై నేరాల నివారణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ పెట్టుబడులు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పలు అవగాహన పోస్టర్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆవిష్కరించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశం అనంతరం ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం, అవగాహన ఎంతో కీలకమని అన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### ముఖ్యమైన హెల్ప్‌లైన్ సేవలు

**చిన్నారుల భద్రత:** చిన్నారులపై లైంగిక వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే చైల్డ్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు.

**మహిళల రక్షణ:** గృహహింస, వరకట్న వేధింపులు, మహిళలపై వేధింపులు, అక్రమ రవాణా వంటి సమస్యలు ఎదురైతే అత్యవసర సహాయం కోసం 112, 181, 1091 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత:** సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, ఎఎవతీఎతీఆఎవ.స్త్రశీజ.ఆఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్ లేదా జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే బ్యాంకులతో సమన్వయం ద్వారా మోసపోయిన నగదును ఫ్రీజ్ చేసి, బాధితులకు నగదు తిరిగి అందేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ పెట్టుబడుల విషయంలో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### సోషల్ మీడియా మోసాలు, వదంతులపై జాగ్రత్త

సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, దాని నిజానిజాలను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, వదంతులు లేదా ఇతర సమస్యలపై సైబర్ మిత్ర -- 9121211100, సోషల్ మీడియా సెల్ -- 9121101103 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

### మత్తు పదార్థాల నియంత్రణ

గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే 1972 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

### పోగొట్టుకున్న మొబైళ్ల రికవరీపై అవగాహన

మొబైల్ ఫోన్ పోయినప్పుడు లేదా దొంగతనానికి గురైనప్పుడు జజు×= (జవత్‌ఞ్రశ్రీ జునబఆజూఎవత్ ×ఎవత్‌ఏఎ =వస్త్రఆర్‌వతీ) పోర్టల్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేసి, తిరిగి పొందే విధానంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు. ఆవిష్కరించిన అవగాహన పోస్టర్ల ద్వారా పోలీసు అధికారులు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణాలు, గ్రామాలను సందర్శించి ప్రజలకు అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, సైబర్ నేరాల నివారణ, మహిళలు--చిన్నారుల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, పోగొట్టుకున్న మొబైళ్ల రికవరీ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డీఎస్పీలు వెంకట్రామయ్య, వెంకటరమణ, దుర్గాప్రసాద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.






## జగన్ అధ్యక్షతన వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకుల సమావేశం





**తాడేపల్లి, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్) :** వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త దారా సుధీర్, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి, గుంతకల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి తదితర ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలు తదితర అంశాలపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య నాయకులతో చర్చించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జరిమానా




**డోన్ టౌన్, ఆగస్టు 25,(సీమ కిరణం న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కోర్టు కఠిన చర్యలు తీసుకుంది. డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టు బడిన డోన్ టౌన్ చెందిన శివయ్య అనే యువకుడికి డోన్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. నురుల్లా మంగళవారం పది వేల జరిమానా వెయ్యడం జరిగింది. డోన్ రూరల్ సీఐ సీ.ఎం రాకేష్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని, ఇది డ్రైవర్ల ప్రాణాలతో పాటు అమాయక ప్రజల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతుందని హెచ్చరించారు. మద్యం తాగి దొరికితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ చట్టాన్ని గౌరవించి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు కోరారు.


## ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలి

"మిలాద్ ఉన్ నబీ " శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి, ఆగస్టు 25, (సీమకిరణం న్యూస్):** ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సంతోషం, ఆరోగ్యం, సౌభాగ్యం నిండాలని కోరుకుంటూ అందరికీ మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలను మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ముస్లిం సమాజంలో ఎంతో పవిత్రంగా భావించే పండుగల్లో మిలాద్ ఉన్ నబీ ఒకటని మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని స్మరించుకుంటూ ఈ రోజును భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రవక్త మహమ్మద్ జీవితాన్ని, బోధనలను పాటిస్తూ, ఆదర్శంగా నిలవాలని అన్నారు.నిజాయితీ, దయ, క్షమ, ప్రేమ, సహనం, ఇతరులకు సహాయం చేయడం వంటి విలువలకు ప్రవక్త ఇచ్చిన ప్రాధాన్యతను ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు మంత్రి ఫరూక్ తెలిపారు.ం

# చాణక్య నీతి: డబ్బు విషయంలో ఈ తెలివి తక్కువ పనులు చేయకండి..! ఆర్థికంగా బలపడాలంటే..



చాణక్య నీతి ప్రకారం సంపాదించిన డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఇతరులను మెప్పించేందుకు, హోదా చూపించేందుకు, అవసరం లేని వస్తువులు కొనుగోలు చేసేందుకు డబ్బు ఖర్చు చేయడం ఆర్థిక సమస్యలకు దారితీసే అవకాశముంది . డబ్బును వృథా చేసే ఈ అలవాట్లకు దూరంగా ఉంటే పొదుపుతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుకోవడానికి వీలవుతుంది. డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో.. సంపాదించిన డబ్బును సరైన విధంగా ఖర్చు చేయడం, భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేయడం కూడా అంతే ముఖ్యం. అయితే చాలామంది అవసరాల కోసం కాకుండా ఇతరులను మెప్పించడానికి, సమాజంలో తమ స్థాయిని చూపించుకోవడానికి డబ్బు ఖర్చు చేస్తుంటారు. ఇలాంటి అలవాట్లు క్రమంగా ఆర్థిక ఇబ్బందులకు దారితీయవచ్చని చాణక్య నీతి సూచిస్తుంది. ఆచార్య చాణక్యుడి ఆలోచనల ఆధారంగా రూపొందిన నీతి సూత్రాల్లో డబ్బును ఎక్కడ ఖర్చు చేయాలి, ఎక్కడ నియంత్రించుకోవాలి అనే విషయాలకు ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా కేవలం ఇతరుల మెప్పు కోసం చేసే ఖర్చులకు దూరంగా ఉండాలని సూచించే ఐదు అంశాలను ఇక్కడ చూద్దాం.

### 1. ఇతరులకు చూపించుకోవడానికి చేసే ఖర్చులు

ఖరీదైన వస్తువులు కొనడం, కొత్త వస్తువులతో తమ స్థాయిని చూపించుకోవడం ద్వారా ఇతరుల నుంచి ప్రశంసలు పొందాలని చాలామంది ప్రయత్నిస్తారు. అయితే కేవలం చూపించుకోవడానికి చేసే ఖర్చు నిజమైన సంపదకు సూచిక కాదు. ఇతరులు ఏమనుకుంటారో అనే ఆలోచనతో అవసరం లేని వస్తువులు కొనడం వల్ల పొదుపు దెబ్బతినే అవకాశం ఉంటుంది. కాబట్టి మన ఆర్థిక స్థితికి అనుగుణంగా మాత్రమే ఖర్చు చేయడం మంచిది.

### 2. ప్రయోజనం లేని వ్యక్తుల కోసం ఖర్చు చేయడం

మనతో సన్నిహితంగా ఉంటున్న ప్రతి వ్యక్తి మన శ్రేయస్సును కోరుకుంటాడని భావించకూడదు. మనల్ని గౌరవించని లేదా అవసరమైన సమయంలో మనకు అండగా నిలవని వ్యక్తులను మెప్పించడానికి డబ్బు ఖర్చు చేయడం వల్ల ప్రయోజనం ఉండదనే భావనను చాణక్య నీతి ప్రస్తావిస్తుంది. అందుకే సంబంధాల్లో ప్రేమ, ఆప్యాయతతో పాటు పరస్పర గౌరవానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి.

### 3. 'లోకులు ఏమనుకుంటారు?' అనే భయంతో చేసే ఖర్చులు

సమాజంలో తమ పరువు నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో చాలామంది తమ ఆర్థిక సామర్థ్యానికి మించి ఖర్చు చేస్తుంటారు. ముఖ్యంగా శుభకార్యాలు, వేడుకలు, వివాహాలు వంటి సందర్భాల్లో అప్పులు చేసి మరీ భారీగా ఖర్చు చేయడం ఆర్థిక భారాన్ని పెంచుతుంది. ఇతరుల అభిప్రాయాల కోసం మన భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెట్టుకోవడం సరైన నిర్ణయం కాదని ఈ సూత్రాల సారాంశం.

### 4. చౌకైన ప్రశంసల కోసం డబ్బు ఖర్చు చేయడం

ఇతరుల మెప్పు కోసం కూడా కొన్నిసార్లు అనవసరమైన ఖర్చులకు కారణమవుతుంది. మనం ఎక్కువ ఖర్చు చేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తాయని భావించడం సరైనది కాదు. నిజమైన గౌరవం మన ప్రవర్తన, సామర్థ్యం, వ్యక్తిత్వం ద్వారా వస్తుంది. కాబట్టి తాత్కాలిక ప్రశంసల కోసం డబ్బును ఖర్చు చేయకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలపై దృష్టి పెట్టడం మంచిది.

### 5. డిస్కౌంట్ల పేరుతో అవసరం లేని కొనుగోళ్లు

అలాగే అవసరం లేకపోయినా.. రాయితీ ఇస్తున్నారన్న కారణంగా వస్తువులను కొనుగోలు చేసే అలవాటు చాలామందికి ఉంటుంది. డిస్కౌంట్ వస్తువు ధరను తగ్గించినప్పటికీ, ఆ వస్తువు మనకు నిజంగా అవసరమా అనే విషయాన్ని ముందుగా ఆలోచించాలి. డిస్కౌంట్ ఉందని కొనుగోలు చేయడం వల్ల డబ్బు ఆదా అయినట్లు అనిపించవచ్చు. కానీ అవసరం లేని వస్తువు కొనుగోలు చేస్తే వాస్తవానికి ఖర్చే అవుతుంది.

### పొదుపు కూడా సంపదలో భాగమే

డబ్బును సంపాదించడం మాత్రమే ఆర్థిక విజయానికి కొలమానం కాదు. సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని పొదుపు చేయడం, అవసరమైన చోట మాత్రమే ఖర్చు చేయడం, భవిష్యత్ అవసరాల కోసం ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవడం కూడా అంతే ముఖ్యం. చాణక్య నీతి సారాంశంగా చూస్తే.. ఇతరుల మెప్పు కోసం కాకుండా మన అవసరాలు, భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని డబ్బును వినియోగించాలి. నేడు చేసే నియంత్రిత ఖర్చు, రేపటి ఆర్థిక భద్రతకు ఉపయోగపడుతుంది.

## మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు వాడుతున్నారా.. ఈ తప్పు చేస్తే భారీ మూల్యం చెల్లించుకుంటారు జాగ్రత్త..



మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉన్నరా.. అయితే ఇది మీ కోసమే. ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉండటం వల్ల లాభాలతో పాటు నష్టాల కూడా చాలానే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మినిమం బ్యాలెన్స్, ఏటీఎం ఛార్జీలు వంటి సమస్యలు ఉంటాయి. సాధారణంగా చాలామంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉంటారు. ఉద్యోగం చేసేవారు శాలరీ అకౌంట్‌తో పాటు సొంతంగా సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉంటారు. ఇక కొంతమంది పెట్టుబడుల కోసం ఒక ప్రత్యేక అకౌంట్ కూడా వాడుతున్నారు. రెండు కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు కలిగినవారు కూడా చాలామంది ఉన్నారు. అయితే ఇలా కలిగి ఉండటం మంచిదేనా..? లేదా ఏమైనా సమస్యలు వస్తాయా? అనే ప్రశ్నలు చాలామందిలో ఉంటాయి. కొంతమంది రుణ ఆఫర్లు, క్రెడిట్ కార్డులు త్వరగా మంజూరు అవుతాయనే ఉద్దేశంతో వేర్వేరు బ్యాంక్ అకౌంట్లను తీసుకుంటూ ఉంటారు. ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉండి వాడకపోతే భారీ నష్టం మూటకట్టుకోవాల్సి ఉంటుంది.

### ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే నష్టాలు ఇవే..

ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే ప్రతీ అకౌంట్లో మినిమం బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. మెయింటైన్ చేయకపోతే పెనాల్టీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పట్లో ప్రతీ బ్యాంక్ తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాలో నెలలవారీగా లేదా త్రైమాసికంగా నిర్దిష్ట సగటు నిల్వను ఉంచడాన్ని తప్పనిసరి చేస్తోంది. దీంతో మీ పాత లేదా ఇనాక్టివ్ అయిన అకౌంట్లో మినిమం బ్యాలెన్స్ ఉంచకపోతే భారీగా జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. దీని వల్ల ఎక్కువ అకౌంట్లు కలిగి ఉంటే మీరే నష్టపోతారు.

### డెబిట్ కార్డ్, ఎస్ఎంఎస్ ఛార్జీలు

ఇక ప్రతీ బ్యాంక్ అకౌంట్‌కు వార్షిక డెబిట్ కార్డు, ఎస్ఎంఎస్ ఛార్జీలు, ఇతర సేవా రుసుంలు ఉంటాయి. మీరు బ్యాంక్ అకౌంట్ ఉపయోగించకపోయినా ప్రతీ ఏడాది ఈ ఛార్జీలు పడుతూనే ఉంటాయి. మీరు 12 నెలల పాటు బ్యాంక్ అకౌంట్ నుంచి ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకపోతే ఇనాక్టివ్ అవుతుంది. అలాగే 24 నెలల పాటు ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే నిద్రాణ స్థితికి వెలుతుంది. నిద్రాణ స్థితికి వెళ్లిన అకౌంట్‌ను తిరిగి ఉపయోగించుకోవాలంటే సుదీర్ఘమైన పత్రాల ప్రక్రియ ఉంటుంది. కొన్ని బ్యాంక్ అకౌంట్లలో మినిమం బ్యాలెన్స్ రూ.10 వేలు మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. దీంతో ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే మీకు భారం అనిపించవచ్చు. దీంతో వీలైనంత తక్కువ అకౌంట్లను కలిగి ఉండటమే మంచిది. మన అవసరాలకు తగ్గట్లు ఎన్ని బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉండాలనేది నిర్ణయించుకోవాలి. అప్పుడే మీరు నష్టపోకుండా ఉంటారని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com